క్లుప్తంగా

వెంకన్నకు పట్టు వస్త్రాలు



రామడుగు: గోపాల్‌రావుపేట శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పద్మశాలీ కులస్తులు కల్యాణోత్సవాలకు పట్టు వస్త్రాలు, సారె, పుస్తె మెట్టెలు, ఒడి బియ్యం, ముత్యాలు, కల్యాణ వస్తువులు అందజేశారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కొలిపాక మల్లయ్య, దేవాలయాల కమిటీ చైర్మన్ నార్ల రమేశ్, నాయకులు సత్యనారాయణ, లచ్చయ్య, కొలిపాక కమలాకర్ పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ



విద్యార్థులకు కంటి అద్దాలు అందజేస్తున్న వైద్యులు

జమ్మికుంట: పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత, మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థులకు వావిలాల పీహెచ్‌సీ డా.రాజేశ్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు. గత నెలలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి 55 మందికి కంటి అద్దాలు అందించారు. డా.చందన, డా.మొగిలి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ, సదానందం, వైద్య బృందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జమ్మికుంట: పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయని కస్టోడియన్ విశ్వనాథ్‌రెడ్డి శనివారం తెలిపారు. 502 మంది విద్యార్థులకు 473 మంది హాజరయ్యారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులు వాహనాలపై రాకుండా అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న సాయిరాం

జమ్మికుంట: పట్టణంలోని పలు పాఠశాలల్లో చదివే విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడుపుతూ రాకుండా పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు. శనివారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేరళ స్కూల్ విద్యార్థి చనిపోవడం బాధాకరమన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



మంచినీరు తాగుతున్న బాటసారులు

చిగురుమామిడి: కొండాపూర్ గ్రామ బస్టాండ్ వద్ద హుస్నాబాద్–కరీంనగర్ ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పక్కన గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం గ్రామ ప్రత్యేకాధికారి నిరంజన్‌రెడ్డి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరిగినందున బాటసారులకు గుక్కెడు మంచినీరిచ్చేందుకు తమవంతు చిన్న సాయమందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి అమృతవర్షిణి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

హుజూరాబాద్: పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామిని రవీందర్‌లను ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు రుద్రారపు రామచంద్రం, మహిళా మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, సోల్లు సునీత, మొలుగు రాధ, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎర్ర రవీందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడకమల్ల శేఖర్, నాయకులు ప్రభాకర్, రవితేజ, సతీశ్, నారాయణ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

శంకరపట్నం: కేశవపట్నం, ఏరడపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో శనివారం వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసినట్లు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఊరంతా పూల వనమే..



రంగపేటలోని మొక్కలకు పూసిన పూలు



- సత్ఫలితాలిచ్చిన పూల మొక్కల పెంపకం
- రంగపేట గ్రామంలో ఆహ్లాద వాతావరణం
- ప్రత్యేక శ్రద్ధ.. సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మానకొండూర్: రంగపేట ఊరు పూల వనంగా మారింది. పూల చెట్లతో ఆహ్లాదకరంగా వీధులు దర్శనమిస్తున్నాయి. ఉపాధిహామీ పథకంలో నాటిన పూల మొక్కలు ఏపుగా పెరిగి పూలు పూస్తుండటం ఆ గ్రామానికే వన్నె తెచ్చింది. ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో పెంచిన పూల మొక్కలన్నీ పెరిగి పూలనిస్తుండడంతో.. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రణాళికాబద్ధంగా..

గ్రామంలోని రహదారుల వెంట పెద్దపెద్ద నీడనిచ్చే మొక్కలు పెంచితే.. నీడనిచ్చే చెట్టు వేర్లు పెద్దవిగా అయి డ్రైనేజీ వ్యవస్థను దెబ్బతీస్తాయని, అవి ఏపుగా చాలా ఎత్తుగా పెరిగి విద్యుత్ తీగలకు తగిలితే మళ్లీ చెట్ల కొమ్మలనో లేక చెట్లనే నరికేయడం జరుగుతుందని భావించిన ఉపాధిహామీ అధికారులు పూల మొక్కలను గ్రామంలో పెంచితే బాగుంటుందని భావించారు. గ్రామంలో పూల మొక్కలు నాటించారు. రహదారి వెంట నీడనిచ్చే చెట్లు పెంచితే లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ తీగలకు ఆటకం కలిగి చెట్లనే నరికేశారు. పూల మొక్కలు పెంచితే తక్కువ ఎత్తుంటుందని, వేరు వ్యవస్థతో ఏ ఇబ్బంది ఉండదని, పూల మొక్కలు మంచి వాతావరణమిస్తాయని ఉపాధిహామీ పథకం కింద అధికారులు ప్రణాళికాబద్ధంగా పూల మొక్కలు గ్రామంలోని ఇంటర్నల్ రహదారుల వెంట నాటించారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రంగపేట గ్రామంలోని రహదారుల వెంట సుమారు 400 పూల మొక్కలు నాటించగా.. నేడు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేక శ్రద్ధ..

గ్రామంలోని ఇంటర్నల్ రహదారుల వెంట టికోమో, గన్నేరు, మందారం, తంగేడు పూల మొక్కలు పెంచారు. ఈ మొక్కలు ఏపుగా పెరగడానికి ఉపాధిహామీ కింద వాచర్లను ఏర్పాటు చేసి మొక్క చుట్టూ పాదుకలను తవ్వించి నీరందించారు. గొర్రె, మేకలు మేయకుండా మొక్క చుట్టూ రక్షణ ఏర్పాటు చేశారు. ఉపాధిహామీ సిబ్బందే కాకుండా గ్రామస్తులు కూడా పూల మొక్కను పెంచుకునేందుకు ఇష్టపడి తమ తోడ్పాటును కూడా అందించారు. దీంతో మొక్క రెండేళ్లలోనే ఏపుగా పెరిగి పూలనందిస్తోంది. ఇంట్లో పూజా కార్యక్రమాలు, ఆలయాలు, పండుగల వేళ ఈ మొక్కల పూలు ఉపయోగపడుతున్నాయి.

సంతోషంగా ఉంది



గ్రామంలో నాటిన మొక్కలకు పూలు పూస్తుండటం ఎంతో సంతోషంగా ఉంది. కేవలం ఇంటి ముందే కాకుండా గ్రామమంతా పూల చెట్లే దర్శనమిస్తుండటం ఆహ్లాదకరంగా ఉంది. ఉదయం, సాయంత్రం వేళ పూల మొక్కలకు పూసే పూలు గ్రామానికి మంచి అందాన్ని తెచ్చి పెడుతున్నాయి. పూల మొక్కలను చూస్తే పాజిటివ్ ఎనర్జీగా ఉంది.

– కాలువ స్వరూప, రంగపేట

అన్ని గ్రామాల్లో పెంచుతాం



ఈ సంవత్సరం ప్రతి గ్రామంలో పూల మొక్కల పెంపకం చేపడతాం. మొక్కలు నాటడమే కాకుండా అవి పెరిగి పెద్దయ్యేవరకు తగిన చర్యలు తీసుకుంటాం. గ్రామంలో మొక్కలకు పూసే పూలు గ్రామానికి వన్నె తెస్తాయి. చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

– శ్రీనివాస్, ఏపీవో

కొనసాగుతున్న దీక్షలు



గంగాధర: దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

గంగాధర: ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా తీసుకురావాలని, తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు జరపాలని, అంతవరకు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. నాయకులు బెజ్జంకి అనిల్, చిలుముల రాజయ్య, దోమకొండ శ్రీనివాస్, గంగాధర రవి, ద్యావ సంజీవ్, శ్రీనివాస్, మంద రవీందర్, దోమకొండ మల్లయ్య, గంగాధర శంకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేవరకు ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నాలుగో రోజు చేరింది. ఎంఎస్పీ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, నాయకులు మాట్ల రమేశ్, అంబాల కుమారస్వామి, మాదిగల ఉద్యోగుల సమాఖ్య నాయకులు కలవల మల్లయ్య, డా.తుడికమల్ల శేఖర్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ల ఫలితాలను నిలిపివేయాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రాంచంద్రంమాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం చిగురుమామిడిలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఎంఆర్‌పీఎస్ రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఎంఆర్‌పీఎస్ చిగురుమామిడి మండల ఇన్‌చార్జి కాత మల్లయ్య, జిల్లా కార్యదర్శి ఏడేల్లి సంపత్, సీనియర్ నాయకులు మెహిని, ఆదిమల్లయ్య, మేకల పర్శరాములు, కనగండ్ల కొంరయ్య, బోయిని శంకర్, అందె స్వామి, చిన్నస్వామి తదితరులున్నారు.

శంకరపట్నం: తహసీల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష శనివారం నాలుగో రోజుకు చేరింది. మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, నాయకులు ఇంజం వెంకటస్వామి, రుద్రారపు రామచంద్రం, దాసారపు భద్రయ్య, మేకల కుమార్, సముద్రాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మించాలి



బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దేశరాజ్‌పల్లి గ్రామస్తులు

రామడుగు: దేశరాజ్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న రైల్వే గేట్ 24 నుంచి 25 వరకు బీటీ రహదారి నిర్మాణం చేయాలని కోరుతూ శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గేట్ నంబరు 25 మూసివేయడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. గ్రామ శివారులోని డపింగ్ యార్డును శాశ్వతంగా తీసివేయాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి రథోత్సవం

గంగాధర: గర్శకుర్తి గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరి రోజు శనివారం ఉదయం రథోత్సవం చేపట్టారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ ఉన్నారు.

ఉప్పరమల్యాల గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటాడి కృష్ణారెడ్డి, నాయకులు వైద రామానుజం, రేండ్ల శ్రీనివాస్, పెరుక శ్రావణ్‌కుమార్, విజయేందర్‌రెడ్డి, కోల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిధులు కేటాయించాలి



నినాదాలు చేస్తున్న నాయకురాళ్లు, మహిళలు

జమ్మికుంట: మహిళల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా 20 శాతం నిధులు కేటాయించాలని ఏఐఎఫ్‌డీడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వలిపిరెడ్డి సరోజ అన్నారు. శనివారం పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఏఐఎఫ్‌డీడబ్ల్యూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. వలిపిరెడ్డి లక్ష్మి, శనగరపు లత, వనం శారద, వడ్లూరి రజిత, పబ్బు మల్లిక, సునీత, లక్ష్మి, శ్రీభానులత, మేరి నమిత, సుమలత, శారద తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసవ్వొద్దు



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు

హుజూరాబాద్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎక్సైజ్ సీఐ టి.శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని న్యూ కాకతీయ హైస్కూల్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐలు వినోద్‌కుమార్, జుమ్‌లాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ముకుందరెడ్డి, కానిస్టేబుల్ సంతోష్, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన



హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక చర్యలను బీఆర్ఎస్ నాయకులు ఎండగడుతున్నారని, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకుడు ఐలయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, లావణ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ఆభరణాలు

చిగురుమామిడి: నవాబుపేట్ పెద్దమ్మ తల్లికి రూ.3.65లక్షల ఆభరణాలను ముదిరాజ్ యూత్ సభ్యులు అందజేశారు. శనివారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా వితరణ చేశారు. విగ్రహం, వెండి కిరీటం, శంకుచక్రాలు, గద, త్రిశూలం, పుస్తె మెట్టెలు, ముక్కుపుడకలతోపాటు పట్టు చీరను సభ్యులు అందించారు.


రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏసీపీ

హుజూరాబాద్: తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం అన్నారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. అర్బన్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్, పేకాట స్థావరాలను గుర్తించి వాటిని అరికట్టాలని, రౌడీ, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. ఏసీపీ శ్రీనివాస్‌జీ, టౌన్ సీఐ తిరుమల్, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురించిన ప్రకృతి వనం



సాక్షి స్పందన

శంకరపట్నం: కన్నాపూర్ గ్రామంలో ప్రకృతి వనం చిగురించింది. కన్నాపూర్ గ్రామంలోని ప్రకృతి వనంలో నీరు పోయక మొక్కలు, చెట్లు ఎండిపోతుండడంతో.. ఫిబ్రవరి 17న సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు జీపీ సిబ్బందితో నీరు పోయించడంతో.. ఎండిపోయిన మొక్కలు, చెట్ల ఆకులు చిగురించాయి.

హాకీలో సత్తా చాటాలి



క్రీడాకారులు, నిర్వాహకులు

హుజూరాబాద్: హాకీ క్రీడలో సత్తా చాటాలని హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్‌సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో టోర్నమెంట్ ప్రారంభంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 16 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్ర కార్యదర్శి కల్యాణి, శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, సమ్మయ్య, ఉమామహేశ్వర్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్: మహంకాళీనగర్ సమీపంలో జమ్మికుంట–కరీంనగర్ రహదారి పక్కన నల్లా నీరు లీకేజవుతోంది. పైపులైన్లను సరిచేసి నీరు లీకేజీ కాకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రేవంత్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి, సెల్ నంబర్: 9885161773

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

హాస్టల్ సందర్శన



భోజనం చేస్తున్న ట్రెయినీ కలెక్టర్ అజయ్‌యాదవ్

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర సమీకృత హాస్టల్‌ను ట్రెయినీ కలెక్టర్ అజయ్‌యాదవ్ శనివారం రాత్రి సందర్శించారు. హాస్టల్లో సరుకుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. హాస్టల్ అధికారులు, సిబ్బంది అటెండెన్స్ రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థులు నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంట గదిని చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్లో ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారని, ఏఏ సమస్యలున్నాయని విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. బాగా చదివి గొప్పవాళ్లు కావాలని సూచించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్లోనే బస చేశారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు అనిల్ ప్రకాశ్ కిరణ్, జిల్లా సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి.సంపూర్ణ, ఎంపీడీవో వరలక్ష్మి, వార్డెన్ రాజ్‌మహ్మద్, గ్రామ కార్యదర్శి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు బహూకరణ



లైట్లు అందిస్తున్న రాజ్‌కుమార్

చిగురుమామిడి: కొండాపూర్‌లో స్వయంభూగా వెలసిన శ్రీమల్లికార్జునస్వామి ఆలయానికి దాదాపు రూ.20వేల విలువైన పది హైమాస్ట్ లైట్లను మార్క రాజ్‌కుమార్ దంపతులు బహూకరించారు. శనివారం ఆలయ చైర్మన్ చీకుట్ల రాజుయాదవ్‌కు అందించారు.

బాడీ ఫ్రీజర్ ప్రారంభం



ప్రారంభిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: కాట్నపల్లి గ్రామ పంచాయతీలో బాడీ ఫ్రీజర్‌ను శనివారం ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార–లక్ష్మణ్ మండల పరిషత్ నిధుల నుంచి బాడీ ఫ్రీజర్ కొనుగోలుకు నిధులు కేటాయించగా.. గ్రామ పంచాయతీకి చేరిన బాడీ ఫ్రీజర్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వరూప తదితరులు ప్రారంభించారు. కాట్నపల్లి, సాంబయ్యపల్లి, మల్లన్నపల్లి, కోనేరుపల్లి గ్రామాల ప్రజలు ఈ బాడీ ఫ్రీజర్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గన్ను నరసింహారెడ్డి, చుప్ప శ్రీనివాస్, చంద్రయ్య, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం



కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

చొప్పదండి: వెదురుగట్ట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్‌ను ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంఈవో శ్రీనివాస్ దీక్షిత్ ప్రారంభించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా ఏఎక్స్ఎల్, ఏఎల్ఎల్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన పాఠశాలల్లో మేజర్ మరమ్మతు కూడా పూర్తి కావస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కంప్యూటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కదలికలపై దృష్టి సారించాలి



గ్రాడ్యుయేట్ డేలో పాల్గొన్న బుర్ర మధుసూదన్‌రెడ్డి

చొప్పదండి: విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలనే తల్లిదండ్రులు వారి రోజువారీ కదలికలపై కూడా దృష్టి సారించాలని ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి అన్నారు. అక్షయ పాఠశాలలో గ్రాడ్యుయేట్స్ డే నిర్వహించగా.. హాజరై మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: నివాళి అర్పిస్తున్న కొత్తూరి మహేశ్ తదితరులు



హుజూరాబాద్: పాల్గొన్న నాయకులు

కాన్షిరాం జయంతి

చొప్పదండి: బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షిరాం జయంతిని పట్టణంలో ఏవైఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, శ్రీనివాస్, కడారి గంగరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలో ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ మంద రాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో పార్టీ రెండో ఆవిర్భావ దినోత్సవం, సామాజికవేత్త కాన్షిరాం జయంతి నిర్వహించారు. బీఎస్పీ నాయకులు కండె తిరుపతి, సందెల వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, సోల్లు బాబు, పంజాల రామశంకర్‌గౌడ్, సతీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.